## భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర

నల్లచెరువు మార్చి 20 నల్ల చెరువు

మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు ఉగాది పండగ పురస్కరిం చుకొని గ్రామ దేవతలు బురుజు గంగమ్మ రేణుక ఎల్లమ్మ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువారం రాత్రి బురుజు గంగమ్మ అమ్మవారికి ప్రతి ఒక్కరు స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొని. జ్యోతులు బాణాలు అమ్మవారి సమర్పించారు అనంతరం శుక్రవారం రేణుక ఎల్లమ్మ కు బోనాలు మొక్కుబడులు తీర్చుకున్నారు అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో భాగంగా వివిధ వేషధారణలో కీలుగుర్రాలు, కోలాటాలు, చెక్కభజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ జాతర కార్యక్రమంను ముందుండి నడిపించిన సహాయ సహకారాలు అందించిన లక్ష్మీనారాయణ, దశరథ రామయ్య నాయుడు , పడ చూరి నగేష్ కుమార్. మురళి, పిటి ఆంజనేయులు,కేశి వెంకటనారాయణ. వేమయ్య, లక్ష్మీనారాయణ, చంద్ర, బడా అంజి. ఎల్లప్ప వేణు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

## 21న నిర్వహించాల్సిన ఫస్ట్ స్పెల్ స్పాట్ వాల్యుయేషన్ రిపోర్టింగ్ వాయిదా

అనంతపురం న్యూటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

రంజాన్ పండుగను పురస్కరించుకొని 21న నిర్వహించాల్సిన ఫస్ట్ స్పెల్ స్పాట్ వాల్యుయేషన్ రిపోర్టింగ్‌ను 22కు వాయిదా వేసినట్లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టెలీకాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు, అన్ని ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు (లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లతో సహా) ఈ విషయాన్ని గమనించి, కొత్త తేదీ ప్రకారం 22.03.2026న హాజరు కావలసిందిగా క్యాంప్ ఆఫీసర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్-25 వెంకటరమణ నాయిక్ తెలియజేశారు.

## కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మక్బుల్‌ని సన్మానించిన పుల్లారెడ్డి, అంజన్ రెడ్డి

నంబులపూలకుంట, మార్చి 20 ప్రభాతవార్త

తమకు రాష్ట్ర పంచాయతీ రాజ్ సెక్రెటరీగా, జిల్లా పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు రాష్ట్ర అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి సహకరించి నందుకు కదిరి సమన్వయకర్త బిఎస్.మక్బుల్‌కి పుల్లారెడ్డి, బి.అంజన్ రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శాలువా పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పికుంట మండల కన్వీనర్ కొత్త రంగా రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి పోరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, మండల వైస్సార్సీపీ నాయకులు, మండల వివిధ అనుబంధ విభాగ అధ్యక్షులు, సభ్యులు, మాజి సర్పంచ్‌లు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మురుగునీరు తొలగింపు

### - జనసేన సతీష్‌ను అభినందించిన గ్రామస్తులు



మోటార్లతో మురుగునీటిని తొలగిస్తున్న యువకులు

ఓబుళదేవరచెరువు, మార్చి 20, ప్రభాతవార్త : మండల ంలోని కొండకమర్ల ఏపిజీబి బ్యాంకు వద్ద మెయిన్‌రోడ్డుపై నిలచిన మురుగునీటిని మండల జనసేన ప్రధానకార్యదర్శి కొండ బోయిన సతీష్ ఆధ్వర్యంలో పక్కకు దారిమళ్లించి తొలగించి ప్రజల మన్నన్నలు పొందాడు. రోడ్డుపై మురుగునీరు నిల్వ తొలగించాలని స్థానికులు పల కులకు, అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని, తాము పడుతున్న ఇబ్బందిని జనసేన సతీష్‌కు తెలియచేస్తే ఆయన స్పందించి మురుగునీటిని తన సొంత నిధులతో మోటారు యంత్రాలతో తొలగించాడని స్థానికులు తెలిపారు. నిత్యం పాలకులు, ఉద్యోగులు ఈ రహదారిపై వెళుతున్నా పట్టించుకోలేదని సమస్యను తెలియచేసిన వెంటనే స్పందించి మురుగునీటిని తొలగించిన జనసేన సతీష్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రజల చేత ఓట్లు వేయించుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పాలకులకు సిగ్గుచేటుకాదనని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

## గుత్తిలో ఇఫ్తార్ విందు



రోజా నిర్వహిస్తున్న వారికి భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 20 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం ఉపవాసం దీక్షాపరులకు రిటైర్డ్ డిఎస్‌పి హొన్నూరుసాహెబ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూరుబి, మాజీ సర్పంచు హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా నిర్వహిస్తున్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. రంజాన్ మాసం ఆఖరి రోజా పురస్కరించుకొని ఈ సందర్భంగా వారు ఈ కార్యక్రమాని చేపట్టారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీలో సిఎం ఘట్ట విజయం

### - రన్నర్ జట్టుగా సోమఘట్ట వారియర్స్



బహుమతులు అందుకుంటున్న దృశ్యం

రొళ్ల మార్చి20 (ప్రభాతవార్త)

మండలంలోని సిఎం ఘట్ట గ్రామం లోని క్రీడామైదానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు సిఎం ఘట్ట ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజ్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో సిఎం ఘట్ట జట్టు విజయం సాధించగా సోమఘట్ట వారియర్స్ జట్టు రన్నర్ గా నిలించింది. ఫైనల్ మ్యాచ్ లో సిఎం ఘట్ట జట్టు, సోమఘట్ట జట్టు లు తలపడగా సిఎం ఘట్ట జట్టు సోమఘట్ట జట్టు పై గెలుపొందారు. సిఎం ఘట్ట ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజ్డ్ వారు విన్నర్ జట్టు విజేతకు 20 వేలు రూపాయలు అందించగా రన్నర్ జట్టు సోమఘట్ట కు 10 వేలు రూపాయలు అందించారు. రన్నర్ జట్టు సోమఘట్ట వారియర్స్ కెప్టెన్ బి ఎల్ గౌడ, వైస్ కెప్టెన్ బాబు, సభ్యులు రాహుల్, శివ, శివలింగ, హనుమంతి,ప్రసాద్, శ్రీను, రఘు, గిరిబాన్, రామాంజి, సిద్దరాజు,రమేష్, యశ్వంత్, తిప్పే స్వామి, తదితరులు వారు అందుకొన్న 10 వేల రూపాయలను సోమఘట్ట గ్రామం లోని శ్రీ అంజినేయస్వామి దేవాలయ నిర్మాణం కోసం అందించారు.

## 6న కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి రథోత్సవం, పశువుల జాతర

అగళి, మార్చి 20 ప్రభాతవార్త

రత్నగిరి గ్రామంలో వెలిసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి బ్రహ్మరథోత్సవం, పశువుల జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. జారత కోసం ఆహ్వాన పత్రికలను ఇప్పటికే సిద్దం చేశారు. ఏప్రిల్ 5 ఆదివారం నుంచి ఏప్రిల్ 13 సోమవారం వరకు జాతర నిర్వహిస్తారు. 5న అమ్మవారికి జలది ఉత్సవం, కళశారోహణ నిర్వహిస్తారు. 6న సోమవారం అమ్మవారి బ్రహ్మరథోత్సవం, హారతులు, రాత్రికి మహారథోత్సవం, ధూళికోత్సవం నిర్వహిస్తారు. 7న వసంతోత్సవం, గంగపూజ, హారతులు నిర్వహిస్తారు. 8 నుంచి 11వ తేది వరకు చుట్టుపక్కల గ్రామాల వారిచే ప్రతిదినం హారతుల మహోత్సవం విశేష అలంకారం నిర్వహిస్తారు. 12న అమ్మవారికి విశేషంగా పుష్పాలంకారం, పోతుల రాజుచే, అదేరోజు రాత్రి 8:30 గంటలకు శ్రీశాంభవి మహత్యం నాటకం నిర్వహిస్తారు. 13 పోతులరాజుచే బండారు కార్యక్రమం నిర్వహిస్తారు. 5 నుంచి 13 తేదీ వరకు పశువుల జాతర నిర్వహిస్తారని ఆలయ మండలి వారు తెలిపారు.

## షేర్ ఖాన్ మసీదులో రంజాన్ ఉపవాస ప్రార్థనలు ముగింపు

### - రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బహుజన చైతన్య వేదిక, మీకు సేవా సంస్థ ప్రతినిధులు

పెనుకొండ మార్చి 20 ప్రభాతవార్త



షేర్ ఖాన్ మసీదులో నూర్ మహమ్మద్ ను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని షేర్ ఖాన్ మసీదు నందు రంజాన్ ఉపవాస ప్రార్థనలు ముగింపు కార్యక్రమం ముతవల్లి సిహెచ్ ఎజాజుల్లా ఖాన్, మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక,వేకువ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థల ప్రతినిధులు షేర్ ఖాన్ మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష చేపట్టిన నూర్ మహమ్మద్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా షేర్ ఖాన్ మసీదు ముతవల్లి మరియు కమిటీ సభ్యులకు ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వేకువసేవా సంస్థ ఉపాధ్యక్షులు పోతులయ్య, ప్రధాన కార్యదర్శి క్రిస్టఫర్‌లు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అశాంతి నెలకొని ఉందన్న విషయం అందరికీ తెలిసిందేనని అయితే అన్ని మతాలవారు ఇప్పుడు ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేయాలని మైనార్టీ సోదరులు కూడా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ రంజాన్ సందర్భంగా అల్లాను ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక మైనార్టీ వింగ్ అధ్యక్షులు ఆండ్రూస్, బిసివి ప్రతినిధి ఎల్ఐసి లక్ష్మీరాం నాయక్, వేకువ సేవా సంస్థ ఉపాధ్యక్షులు పోతులయ్య, ప్రధాన కార్యదర్శి క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రిజర్వేషన్‌ను రద్దు చేసి,పాత రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలి: ఎం.టి.మల్లేశప్ప డిమాండ్



బళ్లారి,మార్చి 20 ప్రభాతవార్త :

షెడ్యూల్డ్ కులాలలో అమలు చేసిన అంతర్గత రిజర్వేషన్‌లో అనేక లోపాలు ఉన్నాయని,ఇది ఖిసిఖి కేటగిరీకి చెందిన కొరచకొరమ, లంబాణి, భోవి వర్గాలతో సహా 65 కులాలకు తీవ్ర అన్యాయం కలిగిస్తోందని ఆయన అన్నారు.అంతర్గత రిజర్వేషన్‌ను రద్దు చేసి,పాత రిజర్వేషన్ ప్రకారమే నియామకాలు చేపట్టాలని కర్ణాటక రాష్ట్ర రిజర్వేషన్ పరిరక్షణ కూటమికి చెందిన ఎం.టి.మల్లేశప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈరోజు నగరంలోని పత్రికా భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏబీసీ వర్గీకరణలో చేసిన నియామకాలు మన సమాజానికి అన్యాయమని, ఉదాహరణకు ఇటీవల ధార్వాడ్‌లో వి.వి.ఆరోగ్య విశ్వవిద్యాలయం, బెంగళూరు అభివృద్ధి ప్రాధికార సంస్థ, మరియు ఆరోగ్య శాఖలలో జరిగే నియామకాలలో గ్రూప్ సి వారికి అన్యాయం జరుగుతుంది, కాబట్టి అంతర్గత రిజర్వేషన్‌ను రద్దు చేసి, పోస్టర్ విధానం ద్వారా పోస్టుల నియామకాలకు పాత రిజర్వేషన్ల విధానాన్ని ఉపయోగించాలి.అంతర్గత రిజర్వేషన్‌ను అమలు చేయడానికి సిద్ధం చేసిన రోస్టర్ పట్టిక లోపభూయిష్టంగా ఉంది, దానిని రద్దు చేసి,మూడు వర్గాలకూ సమానంగా న్యాయం జరిగే విధంగా సవరించిన ఉత్తర్వులను జారీ చేయాలి.అప్పటి వరకు అన్ని పోస్టుల నియామకాలకు పాత రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఉపయోగించిన రోస్టర్ విధానాన్ని కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం జనగణనను ప్రారంభించిందని బోవి కమ్యూనిటీ జిల్లా అధ్యక్షురాలు వి.రామంజని అన్నారు.జనగణన పూర్తిగా పూర్తయ్యే వరకు, అశాస్త్రీయంగా చేసిన అంతర్గత రిజర్వేషన్‌ను రద్దు చేసి, కేంద్ర జనగణన డేటా వచ్చిన తర్వాత, సంఖ్యల ప్రకారం రిజర్వేషన్‌ను విభజిస్తే, అన్ని షెడ్యూల్డ్ కులాలకు న్యాయం జరుగుతుందని అయన అన్నారు.దేశవ్యాప్తంగా జరగనున్న జనగణన నుండి డేటాను స్వీకరించే వారి విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకోకూడదని కేంద్ర కార్యదర్శి వి.మహేష్ అన్నారు.రాష్ట్రంలో అంతర్గత రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టే ముందు సామాజిక నాయకులతో సంప్రదింపులు జరపాలి. విద్యా,హాస్టల్ ప్రవేశాలు, నియామకాల కోసం రోస్టర్లను కేటాయించడానికి జారీ చేసిన అన్ని ఉత్తర్వులు, సర్క్యులర్లను ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే జారీ చేసిన వివిధ నియామక నోటిఫికేషన్లను రద్దు చేయాలి.నియామకాల సమయంలో పాత కుల ధృవీకరణ పత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు కోరమ,కొరచ,లంబాని,భోవి వర్గాలకు చెందిన సుమారు మూడు లక్షల మంది మార్చి 24న బెంగళూరు రైల్వే స్టేషన్ నుంచి ఫ్రీడమ్ పార్క్ వరకు భారీ నిరసన చేపట్టనున్నారని గోపీ నాయక్ తెలిపారు. బళ్లారి జిల్లాలోని కొలంబో వర్గానికి చెందిన రెండు వేల మందికి పైగా ఈ నిరసనలో పాల్గొంటారని యూనియన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ హనుమత్తప్ప తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు రామునాయక,దేవన్న, రంగస్వామి,ప్రకాష్, హుళుగప్ప, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాలంగా వర్షం..ఈదురు గాలులకు పంట నష్టం

### - పరిశీలించిన వ్యవసాయ, ఉద్యాన అధికారులు

నంబులపూలకుంట, మార్చి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.కొత్తపల్లి, ఎన్.పి కుంట గ్రామాలలో అకాల వర్షాలకు, వడగండ్ల వాన, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి, అలాగే వెలిచెలమల గౌకనపల్లి, మరికొమ్మదిన్నె, ఎన్‌పి కుంట గ్రామాల్లో ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి ఆయా అధికారులు ఆయా గ్రామాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. ముఖ్యంగా వ్యవసాయ పంటలకు సంబంధించి మండల వ్యాప్తంగా మొక్కజొన్న 60 ఎకరాలు సాగులో ఉండగా పి కొత్తపల్లి, ఎన్‌పి కుంట గ్రామాల్లో 7 మంది రైతులకుగాను 10 ఎకరాలలో 33 శాతం కంటే అధికంగా మొక్కజొన్న పంట నష్టపోయినట్లు అధికారులు గుర్తించి ప్రాథమిక నివేదికను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. అలాగే

---

ఉద్యాన పంటలకు సంబంధించి మండల వ్యాప్తంగా దాదాపు 300 ఎకరాలలో సాగు చేస్తున్న మామిడి తోటల్లో వడగండ్లు, ఈదురు గాలుల దెబ్బకు పిందె, కాయలు అధిక మొత్తంలో నేలరాలినట్లు ఉద్యాన అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది హరి, శ్రీకృష్ణ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కొడవండ్లపల్లి పెద్దమ్మతల్లి సిడిబండి ఉత్సవం

### - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫ్యామిలీ

### - 70 ఏళ్ల తరువాత సిడిబండి ఉత్సవంతో సందడిగా మారిన కొడవండ్లపల్లి

యల్లనూరు, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి సిడిబండి ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 70 సంవత్సరాల తరువాత సిడిబండి ఉత్సవం నిర్వహించడం పట్ల పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు ఆయన సతీమణి కేతిరెడ్డి రమాదేవి, వారి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలు ఈ ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారిని సిడిబండిపై తిమ్మంపల్లి నుండి కొడవండ్లపల్లికి మేళతాళాల నడుమ కేతిరెడ్డి పెద్దారెడ్డి తీసుకొచ్చారు. 70 సంవత్సరాల తరువాత సిడిబండిని తయారు చేసి ఉత్సవాన్ని నిర్వహించారు. తిమ్మంపల్లి గ్రామస్తులు అమ్మవారికి ఒడిబియ్యం



పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం



సిడిబండిని తోలుకొస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

తీసుకొచ్చారు. ఎన్నో సంవత్సరాల తరువాత సిడిబండి ఉత్సవం నిర్వహించడం పట్ల చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి పెద్దమ్మతల్లిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## పేద, మధ్యతరగతి కుటుంబాలకు రంజాన్ తోఫా

### - పండుగ వేల సంతోషంగా ఉండేందుకే తోఫా కిట్లు పంపిణీ చేశాం

### - టిడిపి పట్టణాధ్యక్షులు టాటా హాజీ

తాడిపత్రిఅర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు రంజాన్ తోఫా కిట్లను అందించినట్లు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి పట్టణాధ్యక్షులు టాటా హాజీ పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీలో 2 వేల కుటుంబాలకు పండుగ సరుకుల కిట్లను పంపిణీ చేశారు. నిరుపేదలు పండుగలు ఇంటిల్లి పాది సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో బియ్యం, బెల్లం, కందిపప్పు, నెయ్యి, పామాయిల్ వంటి తదితర నిత్యావసరసరుకులతో కూడిన కిట్లను ఆయా కుటుంబాల వారికి అందజేశారు. హాజీబాష అందించిన నిత్యావసర కిట్లు పండుగలను ఆనందంగా జరుపుకోవడానికి ఎంతో ఉపయోగపడ తాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. హాజీబాష మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు పండుగ సమయంలో అవసరమైన సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు రజాక్, వక్ఫ్‌బోర్డ్ సెక్రెటరీ ఫారూఖ్ (బియ్యం ఫారూఖ్) పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రామ్మోహన్, మాజీ కౌన్సిలర్ హుస్సేన్‌బాషా, జాన్సన్, కొండల్ శీనా, మౌలా, షఫీ, పాల్గొన్నారు.



సరుకులు అందచేస్తున్న దృశ్యం

## విశేష అలంకరణలో గంగమ్మతల్లి

తాడిపత్రిఅర్బన్, మార్చి 20 ప్రభాతవార్త



గంగమ్మ తల్లిని అలంకరించిన దృశ్యం

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చుక్కలూరు గ్రామ ంలో వెలసిన గంగమ్మతల్లి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు. ఉదయం అర్చకులు మురళీకృష్ణ అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహి ంచి అనంతరం అమ్మవారిని పట్టువస్త్రంతో పాటు వివిధ రకాల పూలమా లలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీచక్ర కుంకుమా ర్చనలు, మహామంగళహారతి, తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. తరలివచ్చిన భక్తులతో ఆలయం వద్ద సం దడి నెలకొంది. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి నెల రోజుల పాటు రిమాండ్

తాడిపత్రిటౌన్, మార్చి 20 ప్రభాతవార్త



రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

బైండోవర్ ఉల్లంఘించిన తాడిపత్రి పట్టణం పోరాటకాలనీకి చెందిన సోమశేఖర్ రెడ్డి అలియాస్ రుస్తుం అనే వ్యక్తికి నెల రోజుల పాటు రిమాండ్ విధించినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోమశేఖర్‌రెడ్డి గతంలో శింగనమల, పుట్లూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు పదిమార్లు గ్యాంబ్లింగ్ ఆడుతూ పోలీసులకు పట్టుబడడం జరిగిందన్నారు. అతన్ని సత్ప్రవర్తన కొరకు తాడిపత్రి తహాశీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందన్నారు. బైండోవర్ చేసిన తరువాత కూడా ఈ నెలలో గ్యాంబ్లింగ్ ఆడుతూ తాడిపత్రి రూరల్ పోలీసులకు పట్టుబడడం జరిగిందన్నారు. దీంతో అతన్ని శుక్రవారం తాడిపత్రి తహాశీల్దార్ ఎదుట హాజరుపరచగా నెలరోజుల పాటు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

## అగాపే ఆశ్రమంలో నూతన వస్త్రాలు పంపిణీ

యాడికి, మార్చి 20 ప్రభాతవార్త



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రంజాన్ పండుగ సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమం లోని 48 మందికి శుక్రవారం జూటూరు రజాక్ (స్టాంపురైటర్), భార్య షహారాబాను, కుమారులు డాక్టర్ హర్షద్, లాయర్ ఫిరోజ్ కుటుంబసభ్యులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పండుగలకు ఇళ్లలో అందరూ కొత్త వస్త్రాలు ధరిస్తారని అలాగే మనమే కాకుండా పేదలకు, నిరాశ్రయులకు, వృద్ధులకు కూడా నూతన వస్త్రాలు ఇస్తే సంతోషిస్తారన్న ఉద్దేశ్యంతో వారికి నూతన వస్త్రాలను అందచేయడం జరిగిందన్నారు. నూతన వస్త్రాలు అందచేయడం పట్ల ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారు సంతోషం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని దీవించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వేములపాడులో రాతిదూలం లాగుడు పోటీలు

యాడికి, మార్చి 20 ప్రభాతవార్త



రాతిదూలం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వేములపాడు గ్రామంలో శుక్రవారం వృషభ రాజములచే రాతిదూలం లాగుడు పోటీలను గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రామాంజనేయులు వృషభాలు గెలుపొందగా దాత నారబోయిన నాగశేషుడు బహుమతి అందచేశారు. శ్రీరాములుకు చెందిన వృషభాలు ద్వితీయ బహుమతి గెలుపొందగా దాత రాచమల్లు మల్లికార్జునరెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ప్రభాకర్‌రెడ్డి వృషభాలు తృతీయ బహుమతి గెలుపొందగా దాత మైల ఆదినారాయణ చేతులమీదుగా బహుమతి ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలియచేశారు. రాతిదూలం పోటీలను తిలకించేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు.

## ఘనంగా చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్సవం



జ్యోతులు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారి పల్లి కాలనీలో శుక్ర వారం చౌడేశ్వరిదేవి జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఉగాది పర్వ దినాన్ని పురస్కరిం చుకుని తొగటవీరక్షత్రియులు ఈ జ్యోతుల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా చౌడేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతులను తలపై ఎత్తుకుని అమ్మవారి భక్తి పాటలను ఆలపిస్తూ కన్నులపండువగా నిర్వహి ంచారు. జ్యోతుల ప్రదర్శన ఆలయం నుండి ప్రారంభమై చేనేతకాలనీ, జయనగర్‌కాలనీ, యల్లనూరురోడ్డు, సిబి రోడ్డు మీదుగా తిరిగి ఆలయం వద్దకు చేరుకుంది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి జ్యోతుల మహోత్సవాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా చౌడేశ్వరిదేవి అమ్మవారి ఊరేగింపు

అమడగూరు, మార్చి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏ కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామంలో శుక్రవారం చౌడేశ్వరిదేవి అమ్మవారి ఊరేగింపు గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రతి ఇంటి నుండి కాయా కర్పూరాలతో పాటు ప్రసాదాలు, పట్టుచీరలు, పూల మాలలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పురవీధుల గుండా అమ్మవారి ఊరేగింపు కొనసాగి ంది. ఉగాది పండుగ సందర్భంగా అమడగూరు నుండి మొదలై ఏ రెడ్డివారిపల్లి గ్రామం వరకు దాదాపు 15 రోజులు అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తమరెడ్డి తెలిపారు. ఊరేగింపు అనంతరం అమ్మవారు జ్యోతి ఉత్సవాలు కొనసాగుతాయని ముఖ్యంగా ఏప్రిల్ 5వ తేదీ జరిగే అమ్మవారు తేరు మరియు జ్యోతి ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తాదులు వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భజనలు, కోలాటాలు, నృత్యాలతో అమ్మవారికి స్వాగతం పలికారు.

## గాయపడిన పెయింటర్లకు నిత్యావసరసరుకులు పంపిణీ



నిత్యావసరసరుకులు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం హాజీవలి దర్గాలో గత 10 రోజుల క్రితం గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన పెయింటర్లు కడ్డీ హాజీ, మస్తాన్‌లను శుక్రవారం తాడిపత్రి కార్మిక సంఘాల యూని యన్ సభ్యులు వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. రంజాన్ పం డుగ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నిత్యావసరసరు కులు అంద చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అనం తపురం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, కార్పెంటర్ యూని యన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నబిరసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి జమాల్‌వలి, పట్టణ అధ్యక్షుడు వెంకట్, బేల్దారి సంఘం అసోసియేషన్ అధ్యక్షులు గంగయ్య, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కన్న, ఎలక్ట్రిషన్ గౌరవ అధ్యక్షులు బాబా, వెల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కుల్లాయప్ప, పెయిం టర్స్ యూనియన్ సెక్రటరీ హైదర్, దస్తగిరి, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు రంగనాథస్వామి కళ్యాణోత్సవం



రంగనాథస్వామి

తాడిపత్రిఅర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకో నలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శేషతల్ప రంగనాథస్వామి కళ్యాణోత్సవాన్ని శనివారం ఉద యం 10 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు. అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణం వీక్షించి శ్రీవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అన్నప్రసాదము భుజించి రంగనాథస్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు తెలియచేశారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు



నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

బెలుగుప్ప, మార్చి 20 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా అకాల గాలి, వాన వల్ల పంటలు నష్టపోయిన గ్రామాల్లో ఏపి రైతు సంఘం ప్రతినిధి బృందం పలు మండలాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామాలలో నష్టపోయిన అరటి, మొక్కజొన్న, వరి పంటల రైతులు బెళుగుప్ప మండలంలోని రాంసాగరంలో శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, దూద్దేకుంటలో రమణ, వన్నూరుస్వామి, జీడిపల్లి లక్ష్మిరెడ్డి, చిన్నప్ప రెడ్డిలను ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్ రాయుడు, జిల్లా నాయకులు వెంకటేష్, వీరప్ప, జయమ్మ, సువర్ణమ్మ, శ్రీనివాసులు రెడ్డి, శివశంకర్ పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటలు నేలకొరగడంతో పెట్టుబడి ఖర్చు కూడా వెనక్కి రాకపోవడంతో రైతుల తీవ్ర ఆందోళనలో వున్నారన్నారు. రైతుల వేదనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి, పంటనష్టాన్ని నమోదు చేయాలని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటిస్తున్నారేగానీ ఇప్పటి వరకు అధికారులు రైతుల దగ్గరకే రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పంట పెట్టుబడులకు ఎలాంటి సహాయం లేకపోయినా అప్పులు చేసి భూమిని నమ్ముకొని పంటలు పెట్టి నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ గుర్తించాలని వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపడంతో పాటు నష్టపరిహారంగా రైతులు పెట్టిన పెట్టుబడి ఖర్చు ను పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మహాలక్ష్మి వేడుకలు

అగళి, మార్చి 20 ప్రభాతవార్త



సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని రత్నగిరిలో వెలసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉగాది అనంతరం రోజు శుక్రవారం కావడం అది మహాలక్ష్మికి ఎంతో ప్రీతికరమైన రోజు ఆరోజు దేవుని దర్శించుకుంటే అన్ని శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం మహాలక్ష్మి పూజకు వందలాదిమంది భక్తులు హాజరయ్యారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ మండలి వారు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఘనంగా అమ్మవార్ల ఊరేగింపు



వీర ఓబమ్మ, అక్కదేవతలను ఊరేగిస్తున్న దృశ్యం

రామగిరి, మార్చి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామగిరి గురువారం రాత్రి గరిమేకలపల్లి నుంచి తీసుకువచ్చిన వీర ఓబమ్మ అమ్మవారు రామగిరిలోని అక్కదేవతలు, నరసింహస్వామి, సిద్దేశ్వరస్వాములను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. రాత్రి 12 గంటల వరకు భక్తి శ్రద్దలతో ఊరేగించారు. స్వాములను భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు చేయించారు. ఉగాది పండుల పర్వదినం సందర్భంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అంజన్న బ్రహ్మోత్సవాలు చూసి తరిద్దాం రండి

డి.హిరేహాళ్ మార్చి 20 ప్రభాతవార్త



ఆంజనేయస్వామి వారి ఆలయం

ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఉత్సవాలను చూసి తరించండి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో వెలసిన మురడి ఆంజనేయ స్వామి (మద్ది ఆంజనేయ స్వామి) అత్యంత మహిమాన్వితమైన క్షేత్రంగా ప్రతీతి. ఇక్కడ స్వామివారు మద్ది చెట్టు తొర్రలో స్వయంభూగా వెలసి భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పూజలందుకుంటున్నారు. వ్యాసరాయులు అప్పటి రాజు శ్రీ కృష్ణదేవరాయలను కుహూ దోషం నుండి రక్షించి 732 హనుమైదోల్లను ప్రతిష్ఠించారని ఆ సమయంలో ప్రాణ దేవుడైన మురడి ఆంజనేయస్వామిని ప్రతిష్ఠించారని ప్రతీక. కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి, నేమకల్లు ఆంజనేయ స్వామి, మురడి ఆంజనేయస్వామి విగ్రహాలను వ్యాస రాయలు ఒకే సమయంలో ప్రతిష్టించారని చరిత్ర చెబుతోంది. ఈ మూడు దేవాలయాలు ఒక్కొక్కటి ఒక్కో నిర్మాణ శైలిని కలిగి ఉంటాయని జిల్లాలోని పెద్ద దేవాలయాలలో నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయమని భక్తుల అభిప్రాయం. మురడి ఆంజనేయ స్వామి ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా ఉగాది పండుగ కొత్త సంవత్సరం మొదటి రోజు నుండి వివిధ రకాల పూజలతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ క్రమంలో స్వామి వారి బ్రహ్మోత్సల్లో భాగంగా ఉగాది పండుగ మూడవరోజు స్వామి వారి రథోత్సవం జరుపుకోవడం అనాదిగా వస్తోంది. మురడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఫల పంచామృతాభిషేకం, మధు అభిషేకం వెండికవచ, స్వర్ణాభరణ, ఆకుపూజ, విశేష పుష్పాలంకరణ ఉత్సవ మూర్తికి స్నపన తిరుమంజనం పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు రామాంజనేయులు తెలిపారు. సుందరకాండ పారాయణం, పవమాన మన్యుసూక్త, రామతారక హోమములు, పూర్ణాహుతి, మహానివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. మధ్యాహ్నం గంగా భవాని పూజ, వీరగార్ల పూజ, రథమునకు ప్రోక్షణ, రథాంగ హోమము, బలిహరణ పూజలు అనంతరం భక్తుల కోలహాల మధ్య స్వామి వారి రథోత్సవం పురవీదుల గుండా సాగుతుందని ఆలయ ఈవో నరసింహారెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో కాశీ విశ్వనాథ భజనా మండళి, మురడి ఆంజనేయస్వామి బృందం వారిచే ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మురడి ఎంపీటీసీ గంగాధర చెప్పారు.

## విద్యుత్ షాక్ తో రైతు గాయాలు

కంబదూరు, మార్చి 20, ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో ఓ యువరైతు గాయపడిన సంఘటన కంబదూరు మండలం కుర్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. నాగేంద్ర అనే రైతు తన పొలంలో బోరుమోటరు నడకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలించాడు. ఫ్యూజ్ వైర్ తెగిపోవడంతో మరమ్మతు చేస్తున్న క్రమంలో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శీరామకృష్ణయ్య సేవలు మరువలేనివి



రామకృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రాయదుర్గం మార్చి 20 ప్రభాతవార్త

ప్రముఖ సాంకేతిక నిపుణులు శ్రీరామ కృష్ణయ్య రాయలసీమ ప్రాంత సాగునీటి రంగానికి ఎనలేని సేవలు అందించారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం శ్రీరామకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతానికి నది జలాల తరలింపులో ఆయన కీలక భూమిక పోషించారన్నారు. మూడున్నర దశాబ్దాల పాటు సాగునీటి రంగంలో సేవలందించి, పదవీ విరమణ తర్వాత కూడా అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావుకు సాంకేతిక సలహాదారుగా పని చేశారన్నారు. నేడు రాయలసీమకు కృష్ణా జలాలు అందిస్తున్న హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహనీయుడు ఆయనన్నారు. ఎగువ ప్రాంతానికి కృష్ణా మిగులు జలాలు ఎలా తరలించవచ్చో అప్పటి ముఖ్యమంత్రికి సాంకేతిక సలహాలు ఇచ్చారన్నారు. ఆయన అందించిన సూచనలతోనే ఎన్టీరామారావుపై ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాజెక్టులను కొనసాగించారన్నారు. నేడు సీమలో అనేక ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయంటే దానికి ఆధ్యుడు ఆయనేనన్నారు. నేడు రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని భైరవాణితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయంటే, ఆనాడు ఆయన రూపొందించిన హంద్రీనీవానే కారణమన్నారు. ఆయన ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానం రాయలసీమకు గొప్ప వరమన్నారు. శ్రీరామకృష్ణయ్య చేసిన కృషిని పదిమందికి తెలియజేసేందుకు త్వరలో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే కాలవ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, బండి భారతి, నటకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, పూజారి తిప్పయ్య, సంపత్ కుమారి, ఉమ, సుమలత, వేణు, కరెన్న, భలే శంకర్, పోరాళ్ల ధనర్జున, ఆనంద్, వై. వెంకటేశులు, గుద్దిటి లోకేష్, ఆటో వెంకటేశులు, ఖలందర్, ఎల్లప్ప, రాజశేజర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.60 లక్షలతో జీనంవాండ్లపల్లి రోడ్డు నుంచి కొత్త బయన్నపల్లికి తారు రోడ్డు



పనులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల, మార్చి 20 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని పులేరు పంచాయతీ పరిధిలోని కొత్తబయన్నపల్లి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద దాదాపు 60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజనాగేనాయక్, 5 మ్యాన్ కమిటీ సభ్యులు నిమ్మల చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తిరుపాల్, రవిమోహన్‌నాయక్, నిమ్మల శ్రీధర్, బిజెపి, జనసేన మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, సంతోష్, బిసి సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ, మేధావి సంఘం అధ్యక్షులు నరసింహప్ప, పులేరు చెరువు సంఘం అధ్యక్షులు జనార్ధనరెడ్డి, పూలేరు చంద్రారెడ్డి, అజంతుల్లా, గిరిధర్‌గౌడ్, పసుపులేటి శ్రీనివాసులు, ఉమాశంకర్, కావేరి, హొసేన్‌ఖాన్, కురుబ మల్లికార్జున, ప్రతాప్‌నాయుడు, అనిల్‌కుమార్, గంగరాజు, నరసింహా, గోరంట్ల మండల కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పండుగ పూట ట్యాంకర్ తో తాగునీరు సరఫరా



ట్యాంకర్ తో తాగు నీరు అందిస్తున్న భాజపా నాయకుడు

డి.హిరేహాళ్ మార్చి 20 ప్రభాతవార్త

పండుగ పూట తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భాజపా నాయకుడు, ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం హెచ్.సిద్దాపురం గ్రామంలోని పలు కాలనీల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకున్న ఎంపీపీ సలహాదారులు తమ అనుయాయులతో కలిసి గ్రామస్తుల దాహార్తిని తీర్చే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. పండుగ పూట గ్రామంలో తాగునీరు రాకపోవడంతో ఆయా కాలనీలకు చెందిన మహిళలు ఎంపీపీ మల్లాపురం పవిత్ర దృష్టికి తీసుకెళ్లి తక్షణం సమస్యను పరిష్కరించి తమకు ఉపశమనం కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన ఎంపీపీ సలహాదారుడు వెంటనే తాగునీరు సరఫరా చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. ఎంపీపీ సూచనల మేరకు తమ సొంత ఖర్చులతో గ్రామంలోని అన్ని కాలనీలకు తాగునీరు అందించి ఆయా కాలనీలా ప్రజల మన్ననలు పొందారు. గ్రామంలో తాత్కాలికంగా తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎంపిపి కుటుంబ సభ్యులకు ఆయా కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి తమకు తాగునీరు సరఫరా చేయాలని హెచ్. సిద్దాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంధకారంలో అన్నుపల్లి బాపూజీ నగర్

పవర్ పోయిందంటే గోవిందా....గోవిందా...

సిబ్బంది ఒకచోట.... విధులు మరోచోట అని ప్రజలు ఆరోపణ

విద్యుత్ సమస్యలు తీరేదేలా

శెట్టూరు,మార్చి20,ప్రభాతవార్త

రోజుకు24గంటలైతే సరిగా4:00గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండని గ్రామం ఏదైనా ఉంది అంటే అది కేవలం అన్నుపల్లిలో ఉన్న బాపూజీ నగర్ మాత్రమే రాత్రి పగలు తేడా లేకుండా పవర్ కట్ అవుతూనే ఉంటుంది ఆ గ్రామానికి చెందిన లైన్ మెన్ కానీ సబ్ స్టేషన్ సిబ్బంది కానీ సమయానికి స్పందిస్తే ఒట్టు.. రాత్రి వేళల్లో విష పురుగులు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు.కనీసం చరవాణిలో సమస్య తెలపాలన్న అందుబాటులోకి రాకపోవటంతో ఆంతర్యమేమిటో అని బాపూజీనగర్ కాలనీ వాసులు వాపోయారు.ఇక పోతే మెయిన్ సప్లై పోయిందని ,యల్సీ,యల్ఆర్, అని కుంటి సాకులు చెప్తూ విద్యుత్ సిబ్బంది కాలం గడుపుతున్నారే తప్పా ప్రజలకు ఉపయోగపడే విద్యుత్ సిబ్బంది సబ్ స్టేషన్ లో లేరని ప్రజలకు రైతులకు ఉపయోగపడే విద్యుత్ సిబ్బందిని నియమించాలని ఆ కాలనీ వాసులు కోరారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రజలు కోరారు.

## కన్నుల పండుగల సుంకలమ్మ రథోత్సవం

వజ్రకరూరు మార్చి 20 ప్రభాతవార్త



రథాన్ని లాగుతున్న భక్తులు

మండలంలోని పొట్టిపాడు గ్రామంలో గ్రామ దేవత సుంకులమ్మ రథోత్సవాన్ని గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్దలతో కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగ పురస్కరించుకుని మరుసటి రోజు అమ్మవారి రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయాన్నే అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆకు పూజ కుంకుమార్చనలు చేశారు. సాయంత్రం హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులు సుంకలమ్మ దేవాలయం నుండి రాములమ్మ దేవాలయం వరకు రథాన్ని లాగుతూ వెళ్లారు. తిరిగి రాములమ్మ దేవాలయం నుండి సుంకులమ్మ దేవాలయం కు రథాన్ని చేర్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ నాగ స్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. రథోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య, రికార్డ్ అసిస్టెంట్ లాలేశు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం విడుదల పట్ల హర్షం



ముస్లిం పెద్దలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మార్చి 20 ప్రభాతవార్త

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల స్థానిక మతపెద్దలు హర్షం వ్యక్తం చేశారు. రంజాన్ మాసం ఆఖరి శుక్రవారం పురస్కరించుకొని స్థానిక జామియా మసీదులో సామూహిక ప్రార్ధనలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమానికి అల్లాకు దువా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమంలో భాగంగా గౌరవ వేతనాలను సంబంధిత బ్యాంకు ఖాతాలలో జమ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీల చిత్తశుద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు మహమ్మద్‌షఫీ, ఇమామ్, యూనిస్‌ఖాన్, మస్తాన్, ముల్లాబషీర్, మహబూబ్‌బాషా, ఖురేషి ఆరిఫ్, ఖదీర్, జబీర్, షమీఉల్లా, ఇబ్రహీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీనరసింహస్వామి ఇరుముడి



స్వామివారి ఇరుముడి దృశ్యం

రాయదుర్గం మార్చి 20 ప్రభాతవార్త

రాయదుర్గం మండలం మల్లాపంపురాముల వెలసిన శ్రీ విప్పమలై లక్ష్మీ నరసింహస్వామి శ్రీహరి ముడి శుక్రవారం భక్తిశ్రద్దలతో నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుల శ్రీరామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి రోజు ఏర్పాటు చేసిన మలాదరణ స్వీకరించిన 48 44 మందిమంది స్వాములు 48 రోజుల మండలం పాటు దీక్ష అనంతరం శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ తీర్థ ప్రసాద వినియోగం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గురువు శ్రీరామ్మూర్తి స్వామీజీ చేతుల మీదుగా శ్రీహరి ముడిని తలపై ఉంచుకొని కాలినడకన తేరు బజారు వినాయక సర్కిల్ మీదుగా బళ్ళారి రోడ్డు శాంతినగర్ శ్రీ నుండి మల్లాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కి చేరుకున్నారు దేవాలయం వద్ద అర్చకులు మాలాధారణ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీముడిని స్వీకరించారు స్వామివారికి శ్రీహరి ముడి సామాగ్రితో నైవేద్య పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షుల ధర్మన్న కోశాధికారి ఎస్సారెస్ సత్యనారాయణ ఉపకోశాధికారి జిఎన్ నరసింహులు అకౌంటెంట్ వెంకటేశులు సభ్యులు గుర్నాథ్ రెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కన్నులపండువగా ఉట్లమాను పరుష



ఉట్లమాను తిలకించడానికి తరలివచ్చిన జనం

ధర్మవరంటౌన్, మార్చి 20 ప్రభాతవార్త

పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం వద్ద ఉట్లమాను పరుష కన్నులపండువగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఉట్లమాను పరుషతో పాటు పలు పోటీలు నిర్వహిస్తారు. శుక్రవారం పెద్దఎత్తున ఉట్లమాను పరుష సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాదారణంగా మధ్యాహ్నం పరుష ప్రారంభం కావాల్సి ఉండగా ఈ ఏడాది ఎండలు ఎక్కువకావడంతో సాయంత్రం 530గంటలకు నిర్వహించారు. ఈ ఉట్లమాను పోటీల్లో తమ ప్రతిభ చాటుకోవడానికి పలువురు యువకులు మిత్రులతో కలిసి అక్కడికి చేరుకోవడంతో ఆ ప్రాంతం జనంతో కిక్కిరిసి పోయింది.పరుష సందర్భంగా గాజులు, బొమ్మలు, స్వీట్ల దుకాణాలు భారీగా వెలిశాయి.అదే విధంగా యువతులు, మహిళలు రంగులు చల్లుకున్నారు. ఉట్లమాను విజేతలు సాకే మద్దినేని జనార్దన్, మందుల చరణ్ ఉత్కం ఠభరితంగా సాగిన ఉట్లమాను పోటీలో సాకేమద్దినేని జనార్దన్, మందుల చరణ్ లు విజేతలుగా నిలిచారు. విజేతలకు నిర్వాహకులు ఒక్కొక్కరికి రూ.10వేల నగదును బహుమతి అందజేశారు. గంటకుపై సాగిన హోరాహోరీగా జరిగిన పోటీలో పదుల సంఖ్యలోపోటీ పడగా ఇద్దరు యువకులు ఉట్లమాను ఎక్కి లక్ష్యాన్ని చేధించారు. దీంతో ఆలయ కమిటి సభ్యులు అభినందించారు.ముందు జాగ్రత్త చర్యగా వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు.



ఉట్లమాను ఎక్కడానికి పోటీపడుతున్న యువకులు →

## నీటి వనరుల సమర్ధ వినియోగంపై రైతులు దృష్టి సారించాలి

-ఉండబండలో నిర్వహించిన రైతన్న మీకోసంలో ఏడీఏ ఎస్.సత్యనారాయణ



కరపత్రాలు విడుదల చేస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ, రైతులు

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త

రైతులు నీటి వనరుల సమర్ధ వినియోగంపై దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ సూచించారు. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో శుక్రవారం ఆయన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు నీటి భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని సాగునీటి వనరులు, భూగర్భ జలాలను అత్యంత పొదుపుగా వాడుకొని ఖర్చు తగ్గించుకొని ఉత్పత్తిని పెంచుకొని నాణ్యమైన ఉత్పత్తులతో నికర ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఉద్యాన పంటలకు నీటి లభ్యత పెంచడానికి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్, స్ప్రింకర్లు రాయితీపై అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సంవత్సరానికి కనీసం 15శాతం వృద్ధి సాధించాలని, ఊబరేషన్ ద్వారా అవసరమైన ప్రదేశంలో యంత్రాలను అద్దెపై పొందే విధంగా యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులు ఫార్మర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫార్మర్ రిజిస్ట్రీ తప్పక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు మీనాక్షి, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

-గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్



మూడ్ కేశవనాయక్

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ సర్వీసులో తీసుకొని రెగ్యూలరైజేషన్ ప్రయోజనాలు అందించడానికి ఒక విధానం రూపొందించి దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. 1983లో కేంద్ర ప్రభుత్వం సమగ్ర బాలల అభివృద్ధి సేవలు, (ఐసీడీఎస్) పథకం కింద నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ఆరేళ్లలోపు పిల్లలు, గర్భవతులు, పాలిచ్చే తల్లుల కోసం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రోజులకు 6 గంటల చొప్పున పనిచేస్తున్న అంగన్‌వాడీలకు తక్కువ గౌరవ వేతనంలో సరిపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సేవలను గుర్తించి కార్యకర్తలను మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా సహాయకులను నలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లను విజయవాడలో కలిసి వినతిపత్రం అందించడం జరుగుతుందని మూడ్ కేశవనాయక్ తెలిపారు.

## వ్యాసాపురంలో రూ.33 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవనం

-భూమిపూజ చేసిన పనులు ప్రారంభించిన సర్పంచ్ కె.సీతారాములు

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త



వ్యాసాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ కె.సీతారాములు

మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో 33 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవన సముదాయం నిర్మాణం జరుగ నుంది. శుక్రవారం గ్రామ సర్పంచ్ కె.సీతా రాములు నూతన భవన సముదాయం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె.సీతా రాములు మాట్లాడుతూ ఆర్‌జీఎస్ నిధులతో ఈ భవన సముదాయం నిర్మించడం జరుగుతుందని వివరిస్తూ నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బూదగవిలో వీధి దీపాలు వేయించిన టీడీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త



బూదగవి గ్రామంలో కరెంటు స్తంభాలకు వీధి దీపాలు వేయిస్తున్న టీడీపీ నాయకులు

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని కరెంటు స్తంభాలకు వీధి దీపాలను వేయించినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సి.చిరంజీవి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో వీధి దీపాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, మార్చి 20 ప్రభాతవార్త

గుత్తి రైల్వే స్టేషన్ - తురకపల్లి రైల్వే స్టేషన్ నడుమ శుక్రవారం రమేష్ (31) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక కమ్యూనిస్టు కొట్టాలలో నివాసం ఉండే ఇతడు ఓ చికెన్ పకోడీ దుకాణంలో పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతడు మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో ఇటీవల పది రోజుల నుండి కుటుంబసభ్యుల ఒత్తిడి మేరకు మద్యం సేవించడం మానేశాడు. అప్పటి నుండి విచిత్రంగా ప్రవర్తించేవాడు. ఇంటిలో వారు అతడిని ఇంట్లో పెట్టి తాళం వేశారు. అతడు తలుపులు గట్టిగా బాదడంతో తలుపులు తీయగా అతడు అక్కడి నుండి పరారీ అయ్యి గూడ్స్ రైలు కింద పడి మరణించినట్లు సమాచారం. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

